


అభయ తోడుగా ఆత్మనిర్భర భారతము వైపు గ్రామీణ మహిళల అడుగులు – లింగోజిగూడలో ఉచిత కుట్టు శిక్షణ విజయవంతంగా ముగింపు

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, లింగోజిగూడ గ్రామంలో CCL Products వారి ఆర్థిక వనరులతో అభయ ఫౌండేషన్ చేపట్టిన 3 నెలల ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని జనవరి 6వ తేదీన 37 మంది సభ్యులతో ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ 6వ తేదీన 30 మంది సభ్యులతో విజయవంతంగా ముగిసింది.

ముగింపు కార్యక్రమానికి గ్రామ పెద్దలు, కౌన్సిలర్ లక్ష్మి, మాజీ సర్పంచ్ దీపిక, బీజేపీ టౌన్ చైర్మన్ కల్పన, మాజీ ఎంపీటీసీ బిక్షం చారి, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 30 మందికి కుట్టు యంత్రాల, టూల్ కిట్లు మరియు ధృవ పత్రాలు అందజేశారు.

3 నెలల పాటు క్రమం తప్పకుండా తరగతులకు హాజరైన విద్యార్థుల్లో 7 మందికి ప్రోత్సాహకంగా రూ.500 చొప్పున నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు తమ ప్రేరణాత్మక సందేశాలతో విద్యార్థులకు ఉత్సాహాన్ని నింపారు.

ఏప్రిల్ 6వ తేదీ నాడు, అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర స్వామీజీకి అక్కడ సమావేశం అయిన అందరూ 57వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతే గాక, లింగోజిగూడ కేంద్రం సభ్యులు అందరూ చేరి స్వామీజీ జన్మదినాన్ని పురస్కరించుకుని రూ.3,500 విరాళాన్ని అందజేశారు. ఈ విరాళం అభయ భవిత కార్యక్రమాలకు వినియోగించబడుతుందని తెలిపారు.

మొత్తంగా, లింగోజిగూడ కేంద్రం ముగింపు కార్యక్రమం ఉత్సాహభరితంగా, స్ఫూర్తిదాయకంగా విజయవంతంగా పూర్తైంది. - మంగ, కోఆర్డినేటర్, abhaya Foundation